# తానొకటి తలిస్తే
# గోశినేని మళ్ళీ

"అత్తయ్యా నే వెళ్ళొస్తాను

వరండాలో కూర్చుని సుందరమ్మతో కబుర్లు చెబుతూన్న బాస్కరాంబతో అంది కమల

ఊఁ తల త్రిప్పకుండానే మూలిగినట్లు అంది బాస్కరాంబ

ఎక్కడికేమిటి ఇంట్లో కాలు నిలవక ఎక్కడికో అక్కడికి ఏదో వంక దీర్ఘం తీస్తూ బాస్కరాంబ సుందరమ్మతో అంటూన్న ఆ మాటలు గేటు దాటుతూన్న కమలకు వినిపించి మనస్సు చివుక్కుమంది తను ఎప్పుడో గాని యిల్లు కదలనే కదలదు అయినాసరే ఎప్పుడైనా వెళ్ళక వెళ్ళక వెళ్ళినా ఏదో ఒకటి అనకుండా ఆవిడ వుండలేదు తన మనస్సు చివుక్కుమనేట్లుగా మాట్లాడితేనేగానీ ఆమెకు తృప్తిగా వుండదేమో మరి!

కమల స్నేహితురాలు రాజేశ్వరికి కొడుకు పుట్టి నాలుగు నెలలయింది ఇన్నాళ్ళు వెళ్ళటానికి వీలవలేదు చూసి వద్దామని ఆ రోజు బయలు దేరింది ఇంటికి దగ్గర్లోనే వున్న షాపులో రెడీమేడ్ డ్రెస్సు ఒకటి కొని అరగంట బస్సులో ప్రయాణం చేసి రాజేశ్వరీ వాళ్ళుండే కాలనీకి చేరుకుంది

కమలను చూస్తూనే రాజేశ్వరి మొహం ఆనందంతో వెలిగిపోయింది

హాయ్ కమలా నే కలగంటున్నానా! లేక నిజంగానే వచ్చావా? అంది రాజేశ్వరి వేళాకోళంగా

స్నేహితురాలిని చూడగానే కమల మనసుకూడా కలత తీరి తేటపడినట్లయింది

ఏం చేయమంటావే వద్దామని రోజూ అనుకుంటున్నా ఏదో అటంకం ఆపైన ఒకే వూళ్ళో వుంటున్నాం అనే మాటేగానీ మీరీమూల, మేమేమో ఆమూల అయ్యాం సంజాయిషీ చెబుతున్నట్లుగా అంది కమల

గదిలో స్టాండు ఉయ్యాలలో పడుకున్న బాబు దగ్గరికి వెళ్ళి చూసింది అపుడే పాలు తాగేడేమో కాళ్ళూ చేతులు కదిలిస్తూ బోసినవ్వులు నవ్వుతూన్నాడు

బాగా ఆడుకుంటున్నాడే! అయితే బుద్ధిమంతుడే అన్నమాట అమ్మను విసిగించడు అంది కమల బాబు బుగ్గల్ని తాకుతూ

పగలంతా యిలా బుద్ధిమంతుడి ఫోజులో వుంటాడా రాత్రయ్యేసరికి అవతారం మార్చేసి రాక్షసుడిలా రాగలాపన ప్రారంభించి విసిగించేస్తాడు తెలుసా! నవ్వుతూ రాజేశ్వరి అంది

వీళ్ళ మాటలకు రాజేశ్వరి అత్తగారు రాదమ్మ లోపలినుండి వచ్చింది

ఎన్నాళ్ళకు వచ్చావమ్మా కమలా అంటూ ఆదరంగా పలకరించి కుశల ప్రశ్నలువేసింది మీరిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వుండండి నే టిఫిన్ చేస్తాను అంటూ రాదమ్మ లోపలకి వెళ్ళిపోయింది

కాస్సేపటిలోనే రాజీ వచ్చి టిఫిన్ తీసుకువెళ్ళు అంటూ రాదమ్మ వంటింటినుండి కేకవేసింది

మనమే అక్కడ కూర్చుని తిందాం పద అని కమల అనేసరికి యిద్దరూ వంటగదిలోకి వచ్చారు అక్కడే కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ పకోడీలు తిన్నారు

పకోడీలు చాలా బాగున్నాయి అత్తయ్య గారూ మీకు నేనివ్వాళ పని కల్పించాను అంది కమల

ఇందులో కష్టమేముందమ్మాయ్? నేను ఏదో అప్పుడప్పుడూ యిలా చేస్తున్నానంతే వంటపని పూర్తిగా నీ స్నేహితురాలే తీసేసుకుంది నా కంతా కాళీయే మనవడితో ముద్దూముచ్చట్లే పని అన్నా రావిడ

అవునే కమలా అత్తయ్య కమ్మగా రుచిగా వాళ్ళకిది యిష్టం వీళ్ళకిది యిష్టం అంటూ నాలుగు రకాలు వండిపెడ్తుంటే యింట్లో వాళ్ళందరి శాల్తీలు పెరిగిపోతున్నాయి విపరీతంగా డైటింగు చేయాల్సిన అవసరం వచ్చింది అందుకని వంటఛార్జీ నే తీసుకునేసరికి ఆటోమేటిక్‌గా మామూలుగా అయిపోయారు అందరూ మూడు వారాల్లోనే! నవ్వింది రాజేశ్వరి

వీళ్ళ మావగారు మాత్రం కోడలు వంట వచ్చిందగ్గర్నుండే తను శుభ్రంగా తినగలుగుతున్నానని అంటున్నారు రాధమ్మ అంది

అంతా నవ్వుకున్నారు

అత్తా కోడళ్ళిద్దరూ అంత స్నేహంగా అదరంగా వుటుంన్నందుకు కమలకు ఎంతో ముచ్చటగా ఆనందంగా అనిపించింది ఇంట్లో యిలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం వుండటం ఎంత అదృష్టం అనుకుంది

కాపీ కప్పులు తీసుకుని యిద్దరూ హాల్లోకి వచ్చి కూర్చున్నారు కాఫీ త్రాగుతూ అక్కడ టీపాయ్ మిదున్న వార పత్రికని యధాలాపంగా తిరగేసింది కమల అది రెండువారల క్రితం సంచిక

అందులో ఒక కథని చూసి రచయిత్రి పేరు చూసి ఏయ్ రాజీ నువ్వు వ్రాసిందేగా? అంది ఆనందంగా? అంతకమునుపు రాజేశ్వరి నాలుగైదు కదలు వ్రాసింది

చిరునవ్వుతో అవునన్నట్లుగా తలాడించింది రాజేశ్వరి

చూశావా నీ కథ పత్రికలో వచ్చినట్లు నాకు చెప్పనేలేదుకదూ అంది నిష్ఠూరంగా

అలా అనకపోతే నువ్వే చూసి నీ అభిప్రాయం చెబుతావని నేను ఎదురుచూశానని అనుకో వచ్చుగా?

సరేతే! నా కెలా తెలుస్తుంది? నే నీమధ్య ఎపుడో గానీ పుస్తకాలే చదవటం లేదు

అదేం? వీక్లీలు మంత్లీలు ఏవీ వదలకుండా చదువుతావుగా? ఆశ్చర్యంగా అంది రాజేశ్వరి

కమల నిటూర్చింది

అవన్నీ ఒకానొక స్వర్ణయుగం నాటి రోజులలోని సంగతి నువ్వు చెప్పేది

ఇప్పుడేమైందేమిటి? అంత తీరుబడి లేదా?

చేసే పనీ వుండదు తీరుబడీ వుండదు అన్నట్లుంటుంది నా పరిస్థితి అంది కమల నిరాసక్తంగా తను కాళీగా కూర్చుని పుస్తకాలు తిరగెయ్యటం అత్తగారికి అసలు యిష్టం వుండదు కోడలు అంటే పని పాటలలోనే ఎప్పుడూ నిమగ్నమై వుండాలని ఆమె అభిప్రాయం అందుకే అవసరం కాకపోయినా కిటికీలు తుడవమనో ఏదో సర్దమనో పురమాయిస్తుంటూందెప్పుడూ పనుల వరకే అయితే తనకంత యిబ్బంది అనిపించకపోవునేమో పైగా ఎప్పుడూ సూటీపోటీ మాటలు తిరస్కారం!

చదువులు పరీక్షలు శెలవులు స్నేహితులు ఎడతెగని కబుర్లు సినిమాలు, షికార్లు, హుషారుగా పరుగులు పెట్టినట్లు గడిచిపోయిన ఆ బంగారు రోజులెక్కడ ! వంటా వడ్డనా పిల్లలు అత్తవారింట్లో అదుపాజ్ఞలూ బాధ్యతలతో బరువెక్కిపోతూన్న ఈ రోజులేమిటి! నిట్టూరుస్తూ అన్న కమల మొహంలో నిరాశా నిస్పృహలు తారట్లాడాయి

అలా అంటే నే నొప్పుకోను వేటికవే మంచిరోజులు ప్రతీ వయసులోనూ కొన్నికొన్ని చికాకులు కొన్నికొన్ని ఆనందాలు వుంటాయి అసలు జీవితమంటేనే అంతేకదా! మన చికాకుల్ని వీలైనంత తేలికపరుచుకుని వున్న అవకాశాలతోనే ఆనందంగా బ్రతకటానికి ప్రయత్నం చేయాలి!

మనం చదువుకునే రోజుల్లో అబ్బ ఈ పరీక్షల గొడవ ఎప్పటికి వదులుతుందో అనుకునే వాళ్ళం కదా, అర్థరాత్రి వరకూ మేలుకుని చదవాల్సి వచ్చినపుడు మనకపుడే అదే పెద్ద వర్రీగా వుండేది ఏదైనా పిక్నిక్ ప్రోగ్రాంకానీ, పిక్చరుప్రోగ్రాంకానీ పెట్టుకున్నప్పుడు యింట్లోవాళ్ళు ఏదో కారణంతో వద్దంటే 'అన్నింటికీ అభ్యంతరాలు చెబుతారు అని విసుక్కునేవాళ్ళం కాదా?


ఇప్పుడూ కొన్ని బాధ్యతలున్నా ఆనందాలు లేవూ? శ్రీవారితో ముద్దు ముచ్చట్లు నాయిల్లు

సంసారం అని తీర్చిదిద్దుకునే ఆనందం కొంత చికాకున్నా పిల్లల అలనాపాలనాతో పొందే మమకారం యివన్నీ సంతోషాన్ని కలిగింటం లేదా? అవన్నీ వదిలేసి ఈరోజుల్లో నిన్ను చికాకుపెట్టే విషయాల్నే తలుచుకుని నిరాశగా మాట్లాడుతున్నావు అవునా? మందు టిండల్లో నేగా మనకిష్టమైన మల్లెపూలూ మామిడిపళ్ళూ దొరికేది మరి!

"సరేలే.. మొత్తానికి రచయిత్రివనిపించావు! నీకు యింట్లో పనేమైనా వుంటే చూసుకో ముందు ఈ కథ చదవనీ నన్ను.

జాజి మొగ్గలు కోసుకొద్దామని పెరట్లోకి వెళ్ళింది రాజేశ్వరి తిరిగి రాజేశ్వరి వచ్చేసరికి కమల కథ పూర్తి చేసి బావుంది అంటూ ఆనందంగా అభినందించింది ఇరుగు పొరుగు వున్న ఇద్దరు స్త్రీల మధ్య వయసు ప్రసక్తి వచ్చి అది చిలికి వాళ్ళ స్నేహాన్ని దెబ్బతిసి శతృత్వాన్ని ఎలా కలిగించింద వ్యగ్యంగా హాస్యంగా వ్రాయబడిన కథ అది

ఇంతలో పోస్ట్ రావడంతో రాజేశ్వరి వెళ్ళి కవరు తీసుకుని చదువుకుంటూ లోపలకు వచ్చింది ఆ కవరుని చదువు అంటూ కమల ఒళ్ళో పడేసింది



అదేమిటే నీ ఉత్తరం నె చదవటమెందుకూ అంటే ఫర్వాలేదు చదువు అంది రాజేశ్వరి

ఆ ఉత్తరం రాజేశ్వరి వ్రాసిన కథను చదివి ఒకమ్మాయి వ్రాసింది పత్రిక వాళ్ళు పంపించారు

శ్రీమతి రాజేశ్వరి గారికి–

పత్రికలో మీరు వ్రాసిన వయసు ముచ్చట కథానిక చదివాను, నాకు బాగా నచ్చింది మేం నాలుగు పోర్షన్లున్న యింట్లో ఒక బాగంలో అద్దెకుంటున్నాం మా నాలుగిళ్ళ చావిడిలోని ఆడవాళ్ళ గురించి తెలిసి ఈ కథ వ్రాశారా అనిపించింది కానీ ఆడవాళ్ళలో చాలామందిలో అటువంటి మనస్తత్వం వుంటుందిగా' మీ చుట్టు ప్రక్కల వాళ్ళని గమనించే మీరూ ఈ కథ వ్రాసి వుంటారని అనుకుంటున్నాను

మా ప్రక్క వాటాలో వుండే ఆమెకి కాలేజీలో చదివే పిల్లలున్నారు అందుకని ఆమెది పెద్ద వయసను కుంటారేమోనని అమెకు బయం అందుకే ఎవరు క్రొత్తగా పరిచయమైనా ముందు ఆమె చెప్పే విషయం ఒకటే నాకు పదమూడవ ఏటే పెళ్ళయింది పద్నాలుగో ఏడే మా పెద్దాడు పుట్టాడు

వాడికిప్పుడు పదహారేళ్ళే' అని చెప్పుకొంటూ ఉంటుంది. కానీ నవ్వొచ్చే సంగతేమిటంటే మళ్ళీ ఆమెకి మాత్రం ఇరవై ఏడేళ్ళే అంటుంది! మొదటిసారి నన్ను 'మీ కెన్నేళ్ళు' అనడిగితే 'ముప్పై' అని చెప్పాను. 'అబ్బా' ముప్పై వున్నాయా, నాకంటే మీరే పెద్ద వారన్నమాట!!' అంది ఆశ్చర్యాన్ని అభినయిస్తూ! నిజంగా ఆమెకి ఇరవై ఏడేళ్ళే అయినా ఇంకో మూడేళ్ళకి ముప్పై రావాల్సిందేగా! సహజంగా పెరిగే వయసుకి అదేదో తప్పయినట్టు ఫీలవటం దేనికో అర్థంకాదు.

ఎదుటి వాళ్ళకంటే చిన్నవాళ్ళు కావటమనేది ఓ గొప్ప క్వాలిఫికేషను అనుకుని ఆనందపడేవాళ్ళని చూస్తే ఏమనుకోవాలో అర్థంకాదు. మా చివరి పోర్షనులో వుండే ఆమె కూడా అంతే. 'పేరుకి నేను పెద్ద కోడల్ని. కానీ మా తోటికోడళ్ళిద్దరికంటే నేనే చిన్నదాన్ని. నాకేమో చిన్న వయసులోనే పెళ్ళయింది. అంటూ ఆమెదీ అదే వరస. సందర్భం రాకపోయినా, మనం అడగకపోయినా చెప్పుకొంటారు కొంతమంది.

ఇంకొందరు ఎదుటివాళ్ళ వయసు అడిగి ఆ తర్వాత ఆమె వెనక ఆమె అబద్ధం చెప్పిందని నిరూపించటానికి తెగ తాపత్రయ పడిపోతూంటారు అనవసరంగా! అందుకే మనవాళ్ళు ఆడవాళ్ళ వయసు, మగవాళ్ళ సంపాదనా అడగకూడదన్నారు. అనవసరంగా అబద్ధాలు చెప్పించటం ఎందుకని కాబోలు!




## తానొకటి తలిస్తే....

ఆడవాళ్ళ కాలక్షేపం కబుర్లలోని ఇలాంటి అనవసర సంభాషణలు ఒక్కోసారి ఎలా మనస్పర్థలు పెంచుతాయో మీ కథలో హాస్యంగా తెలియ చెప్పారు. చాలామంది ఆడవాళ్ళకిది కనువిప్పు అవుతుందని అనుకుంటున్నాను. అందుకే మిమ్మల్ని అభినందించాలని ఈ ఉత్తరం వ్రాశాను.

ఇట్లు,
జయంతి.

"అబ్బా! ఈవిడే ఒక కథలా చాలా పెద్ద ఉత్తరం వ్రాసిందే! అభిమాని ఉత్తరం అన్నమాట. దాచుకో జాగ్రత్తగా" అంది కమల.

కాసేపు కూర్చున్నాక 'ఇకనే వెళ్తానే. ఆలశ్యమవుతూంది' అంటూ లేచింది కమల.

"అప్పుడేనా, చాలా రోజులకు వచ్చావు. ఇంకాసేపు వుండాల్సిందే" అంటూ రాజేశ్వరి బలవంత పెట్టింది.

"ఇదిగో, ఇపుడే వెళ్తే అష్టోత్తరంతో సరిపోతుంది. ఇంకా ఆలశ్యమైతే నాకు సహస్ర నామపూజ తప్పదు తెలుసా?" హాస్యంగా అంది. అంతలోనే ఏదో ఆలోచన వచ్చిన దానిలా కూర్చుని "రాజీ నువ్వో కథ వ్రాయాలే!" అంది.

"నేను కొన్ని సంఘటనలు చెబుతాను. మా యింట్లో జరిగిన మా అత్తా కోడళ్ళ గొడవలే అవి. వాటిని యధాతథంగా కాకుండా వాటి ఆధారంతో కథగా మలచి వ్రాయాలి నువ్వు.

ఒక సమస్యని అత్తగారు కోడలికయితే ఒక విధంగానూ, కూతురికయితే ఒక విధంగానూ ఎందుకు తేడాగా మాట్లాడతారో నాకు అర్థం కాదు. మా అత్తగారు తన కూతురి ఇంటికి అత్తగారి బంధువులు అస్తమానూ వస్తూంటారని చాకిరీతో సతమతమై పోతూందని విచారిస్తూ వుంటుంది. మళ్ళీ నేను కాస్సేపు ఖాళీగా కూర్చుంటే ఆమెకి ఇష్టం ఉండదు. పైగా నేను తన కొడుకు సంపాదనని అన్యాయంగా అనుభవించటానికి వచ్చిన మనిషిలా చులకన భావం. ఎప్పుడూ ఏదో సూటీ పోటీ మాటలనందే ఆమెకి తృప్తిగా వుండదు మరి.

ఏదైనా ఎదురు సమాధానం చెబితే పెద్దలను



ఎదిరించటమా అంటూ పెద్ద రాద్ధాంతం జరిగిపోతుంది అందుకే నేను ఆమె సాదింపులను మౌనంగా భరించటం మనసులో బాదపడటం అయనకి ఎటూ చెప్పలేని పరిస్థితికదా!! నన్ను సమర్థించి మాట్లాడితే అది అవమానంగా, ఆమె ఇంకా రెచ్చి పోయి గొడవ మరీ పెద్దదవుతుంది అందుకని నేనే బరించాలి

నిజానికివి చిన్న చిన్న గొడవలులాగే కనుపిస్తాయి కానీ మనసుని ఎంత చికాకు పరుస్తాయో చెప్పలేను మా అత్తగారి ఎదుటపడి అడిగే వీలు ఎలాగూ లేదు కాబట్టి నామనసులోని సంఘర్షణ అర్థమయ్యేట్లు నేను ఎంత వేదనసుబవిస్తున్నానో తెలిసేట్లుగా నువ్వు కదని వ్రాయాలి

రాజేశ్వరి రెండు క్షణాలు ఆలోచిస్తూ కూర్చుంది

సరే అలాగే వ్రాస్తాను నీ అనుబవాలు చెప్పు అంది

తనకి విపరీతంగా మనస్తాపం కలిగించిన కొన్ని సంఘటనలను చెప్పింది కమల ఆ అనుబవాల ఇన్స్పిరేషన్‌తో కథ వ్రాస్తానని, కమలకి చూపించాక ఏ పత్రికకయినా పంపిస్తానని అంది రాజేశ్వరి

రాజేశ్వరికద ఎప్పుడు వ్రాస్తుందా అని ఎదురు చూస్తోంది కమల కమల అత్తగారు బాస్కరాంబ పత్రికలవీ దొరికితే బాగానే చదువుతూంటుంది రోజంతా ఆమెకి కాలీయే స్నేహితురాలు సుందరమ్మకి తను చదివిన కదల గురించి కూడా చెబుతూంటుంది సుందరమ్మకి చదువురాదు కాబట్టి బాస్కరాంబ చెప్పే కదలని కబుర్లని శ్రద్ధగా వింటూంటుంది

అందుకే కమల రాజేశ్వరి కద ఎప్పుడు పత్రికలో పేస్తుందా అది చదివి అత్తగారు ఎలా ఫీలవుతుందో అని ఎంతో ఆతురతగా ఎదురు చూస్తోంది

ఓ వారం తర్వాత రాజేశ్వరి వచ్చి కమలకు తను వ్రాసిన కథ చూపించింది కమలకు బాగా నచ్చింది ఆ రోజే పత్రికకు పంపిస్తానని ప్రచురింపబడి నప్పుడు తెలియ జేస్తానని చెప్పి వెళ్ళింది రాజేశ్వరి

ఒక నెల తర్వాత రాజేశ్వరి తను వ్రాసిన కథ 'ఆలోచించండి' పత్రికలో ఆ వారం ప్రచురింప బడిందని కబురు చేసింది కమల వెంటనే పత్రిక తెప్పించింది

ఆ కద చదివాక అత్తగారి ఆలోచనలు ఎలా వుంటాయోనని రకరకాల ఊహాగానాలు చేసింది కమల 'కమలా అనాలోచితంగా నీకు ఇంత వేదనని కలిగిసు న్నానని అనుకోలేదు సుమా అంటుందా? లేకపోతే 'కమలా ఈ కద నాకు కనువిప్పు కలిగించింది అంతా మన కథలాగే వుంది నువ్వుకూడా ఆ కోడలులా బాధ పడివుంటావని ఇప్పుడే గ్రహించాను ఈ రోజునుండీ నాకు నువ్వు కూతురుతో సమానం చిన్న చిన్న గొడవలు మన మధ్య రాకూడదనలు' అంటుందా

చాలా ఉద్విగ్నతతో ఎదురు చూస్తోంది కమల

# ఇ-వేమన-పద్యాలు




పాముకన్న లేదు పాపిష్టి జీవంబు
యట్టి పాము జెప్పినట్టు వినును
ఇలను కపటమతికి యెట్టు దెల్పగవచ్చు
విశ్వదాభిరామ వినురవేమ

అత్తగారు నిద్రలేచే సమయానికి కనుపించేట్లుగా పత్రిక పెట్టింది పుస్తకాలు కొంటే ఆమె ఒప్పుకోదు కానీ ఇరుగు పొరుగు దగ్గర్నుండి తెప్పించి చదవటం అలవాటే

బాస్కరాంబ మధ్యాహ్నం మూడు గంటలకి నిద్రలేచాక పత్రిక కనుపిస్తే తీసుకుని వరండాలోకి వచ్చింది కోడలు ఇచ్చిన కాఫీ తాగుతూ చదివింది ఇంతలో సుందరమ్మ వచ్చింది బాస్కరాంబ పత్రిక చదవటం చూసి 'ఏ కథలు బాగున్నాయి వదినా' అంటూ ప్రక్కనే చతికిలబడింది

ఆ మాటలతో వంట గదిలోని పని వదిలి అక్కడికి చేరింది కమల ఎంతో టెన్షన్‌గా వుంది తలుపు ప్రక్కగా నిలబడింది వళ్ళంతా చెవులు చేసుకుని

'ఆలోచించండి అనే కద చాలా బావుంది సుందరమ్మా ఈకథలో కోడలు జానకి అత్తగారి గయ్యాళితనంవల్ల ఎలా మూగబాధ అనుభవించిందో చదువుతూంటే కళ్ళు చెమర్చాయి నిజంగా నాకు! మా కోడలు ఏదో చిన్న మాట అంటేనే మనమేదో ఆవిడని హింసించేస్తున్నట్లుగా మొహం పెట్టేస్తుంది ఈ కథని మా కోడలితో చదివిస్తేగానీ, నేను తనని ఎంత బాగా చూసుకుంటున్నానో లోకంలో ఎంతెంత కష్టాలు పడేవాళ్ళున్నారో అపుడుగానీ తెలిసిరాదు బాస్కరాంబ చెబుతోంది

వింటూన్న కమల షాక్ తగిలిన దానిలా బిగుసుకు పోయింది! ఇదేమిటి ఇలా జరిగింది? తానొకటి తలిస్తే అత్తగారు మరొకటి తలుస్తుందా ?!